సంగం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం: ఏడుగురు మృతి

వార్త మెయిన్‌లో...
మరిన్ని వార్తలు లోపలి పేజీలలో...

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

గురువారం 18 సెప్టెంబరు, 2025 4 పేజీలు

నడికుడి - శ్రీ కాళహస్తి రైల్వే లైన్

భూ సర్వేలో అవకతవకలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు బైపాస్ రోడ్డు రవితేజ కళ్యాణ్ మండపం వెనకవైపున ఉన్నటువంటి రైతులు నడికుడి -శ్రీకాళహస్తి జరిగిన రైల్వే భూ సర్వేలో జరిగిన అవకతవకలులో దాదాపు 25 మంది రైతులు నష్టపోతున్నారు.భూ సర్వేలో పొందుపరిచిన సర్వే నెంబర్ల పొరపాటు జరిగినటువంటి రైతులు మంచి గలపాటి హజీరీ బాబు సింగ్ సర్వేనెంబర్ 1175/2, 1-93 సెంట్లు, 1175-1,1-00 ఎకరం దాదాపు 2-93సెంట్లువీళ్ళ పొలం అయితే,వీళ్ళ పొలం పక్క పొలం రైతు అయినటువంటి చాంద్ బాషా అనే పేరుతో రెండు ఎకరాలు తప్పుగా పడింది, అలాగే భారతి భాయ్ అనే పేరు మీద 50 సెంట్లు తప్పుగా పడి, నష్టపోయిన రైతుకు ఒక ఎకరా మాత్రమే చూపిస్తుంది.వేరొక రైతుకి పడాల

2

మహిళల ఆరోగ్య భద్రత కోసమే స్వస్త నారీ సశక్త్ పరివార్ అభియాన్:కలెక్టర్

అక్టోబర్ 2వ తేదీ వరకు మహిళలందరికీ ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : మహిళల ఆరోగ్య భద్రతే స్వస్త నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చెప్పారు. బుధవారం నగరంలోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో స్వస్త నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యానికి మూలాధారం అని నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో "స్వస్త నారీ సశక్త్ పరివార్ అభియాన్" ను ఈనెల 17 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో ఆరోగ్య, పోషకాహార అవగాహన పెంపొందించడం, సమయానుకూల వైద్య పరీక్షలు చేయించడం, రక్తహీనత నివారణ, తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించడమే లక్ష్యంగా జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. వైద్య శిబిరాలు నిర్వహించి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం పై అవగాహన కల్పించాలన్నారు. విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ గా పని చేస్తున్నప్పుడు కరోనా సమయంలో డాక్టర్లతో కలిసి పనిచేశానని, డాక్టర్ల వృత్తి ఎంతో విలువైనదన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలన్నారు. జిల్లాలో వైద్య రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. మహిళలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత, జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కే మాధవి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, టీబీ నివారణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు, ఐసిడిఎస్ పీడీ హేనాసుజన్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ సుధీర్, డి సి హెచ్ ఎస్ పరిమళ, ఆర్థోపెడిక్ హెచ్ఓడి డాక్టర్ మస్తాన్ బాషా,పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులపై దళితుల ఆగ్రహం.... కులం పేరుతో దూషణలు....

న్యాయం చేయని పోలీసులు

విశాలాంధ్ర-కావలి: దగదర్తి మండల కేంద్రంలోని కొత్త హరిజనవాడ కాలనీ వాసుల పై అగ్రవర్ణ కులస్తులు తాగి అసభ్యంగా దూషిస్తూ బెదిరిస్తున్నా పోలీసులు న్యాయం చేయడం లేదని, తమపై వివక్ష చూపిస్తున్నారని అగ్రవర్ణాల వైపే పోలీసులు మొగ్గు చూపుతూ మా బిడ్డల పై అక్రమ కేసులు బనాయిస్తున్నారని భీమ్ భారత్ సైనిక్స్ అధ్యక్షుడు పోలవరపు కార్తికేయ,దళిత నాయకులు జువ్వి గుంట లక్ష్మణరావు,మోడి సుజాత తెలియజేశారు. బుధవారం కావలి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు వారు దళితులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ దగదర్తి గ్రామంలో కొత్త హరిజనవాడకు ఎదురుగా భీమస్ దాబాలో కొందరు మద్యం తాగి తమ కాలనీకి వెళ్లే మహిళలను, యువకులను తమను కులం పేరుతో దూషిస్తు న్నారని, అయినా పోలీసులు వారికే అండగా నిలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని దాబా యజమానులైన వడ్డే వినయ్, కడియాల సురేష్‌ను అడిగేందుకు వెళ్లగా, "మా దాబాపైకి దొమ్మికి వస్తారా" అంటూ తమపైనే దగదర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని చెప్పారు. అయితే దగదర్తి ఎస్సై తమపై కేసు నమోదు చేశారని, అలానే యువకులు చదువుకున్న యువకుల పై కూడా కేసులు నమోదు చేశారని కులం పేరుతో దూషించిన దాబా యజమానుల పై మేము పెట్టిన కేసును మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ విషయంపై నెల్లూరు జిల్లా ఎస్పీని కలిసినప్పుడు, ఆయన కావలి డీఎస్పీకి సమస్యను పరిష్కరించాల్సిందిగా చెప్పారని తెలిపారు. డీఎస్పీని కలవగా, దాబాను తొలగిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇంతవరకు ఎటు వంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మూడు నెలల్లో పంచాయతీ ఎన్నికలు రానున్నాయని, తమ ఓట్లు కావాలంటే దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తాము పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దళితులు కర్నాటి సంధ్య,తాటిచెట్ల బుజ్జమ్మ, కాకి మల్లెమ్మ,తాటిచెట్ల తిరుపతమ్మ, కత్తి మురళి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పితామహుడు విశ్వకర్మ మహర్షి

జాయింట్ కలెక్టర్ కె కార్తీక్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో విశ్వకర్మ జయంతిని బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. తొలుత విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేయగా అనంతరం జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ శిల్పకళానైపుణ్యం, నిర్మాణ రూపకల్పన, దేవతల రథాలు, ఆయుధాల తయారీకి ఆద్యుడిగా విశ్వకర్మ పూజలందుకుంటు న్నారన్నారు. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల్లోనే అద్భుతమైన శిల్పకళా నైపుణ్యం ప్రదర్శించిన గొప్ప మహర్షిగా విశ్వకర్మ ఖ్యాతి గడించారని చెప్పారు. చేతివృత్తుల వారికి ఆ మహనీయుడి స్ఫూర్తి, వృత్తినైపుణ్యం ఆదర్శ మన్నారు. రాష్ట్రప్రభుత్వం విశ్వకర్మ జయంతిని రాష్ట్రపండుగా నిర్వహిస్తుం దన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పిఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం, ప్రోత్సాహన్ని అందిస్తున్నట్లు చెప్పారు. 18రకాల చేతివృత్తుల అభ్యున్నతి, వృత్తినైపుణ్యం మెరుగుపరచడం ఈ పథకం ముఖ్య ఉద్దేశంగా జేసీ వివరించారు. జిల్లా పరిశ్రమలశాఖ, బీసీ వెల్ఫేర్ అధికారులు ఈ పథకాన్ని చేతివృత్తిదారులందరూ సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక శ్రద్ధపెట్టాలని సూచించారు. లబ్ధిదారులకు రుణాల మంజూరు, వృత్తినైపుణ్యం పెంపొందించడం, మార్కెటింగ్ సౌకర్యాలపై పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు. తొలుత విశ్వకర్మ జీవిత విశేషాలను, కీర్తిని బీసీ వేల్ఫేర్ అధికారి వెంకటలక్ష్మమ్మ, పలువురు బీసీ సంఘ నేతలు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో విజయకుమార్, బీసీ కార్పొరేషన్ ఈడి నిర్మలాదేవి, విశ్వబ్రాహ్మణ సేవాసంఘం నేతలు వెంకటశేషయ్య ఆచారి, సుబ్రహ్మణ్యం ఆచారి, చంద్రశేఖర్ ఆచారి, శ్రీహరి, పద్మ,శైలజ, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కోటి రూపాయలు అందజేసిన

ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: పెద్ద కొడుకుగా, పెద్దన్నగా, పేదల పెన్నిధిగా అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా చితికి పోయిన కుటుంబాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారా ఆపన్నహస్తం అందిస్తూ ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. వందలాదిమంది బాధితులకు అండగా నిలుస్తున్న సీఎంకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో కనీవినీ ఎరుగని రీతిలో ఒకేరోజు 102 మంది లబ్ధిదారులకు దాదాపు రూ.1 కోటి రూపాయలను ఆమె అందజేశారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని విపిఆర్ నివాసంలో బుధవారం ఈ మేరకు చెక్కులను అర్హులకు పంపిణీ చేశారు.కోవూరు నియోజకవర్గ పరిధిలో 99 మంది లబ్ధిదారులకు, అలాగే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి పార్లమెంట్ పరిధిలో 3 అర్హులకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

2లో

ఎంపీడీవోని సన్మానించిన పంచాయతీ కార్యదర్శులు

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలో దాదాపు 15 నెలలగా సుదీర్ఘకాలంలో ఇంచార్జ్ పాలన సాగుతున్న నేపథ్యంలో రెగ్యులర్ ఎంపీడీవో గా శైలజ బాధ్యతలు చేపట్టిన తర్వాత బుధవారం మండలంలో పనిచేయుచున్న పంచాయతీ కార్యదర్శులు, డిప్యూటీ ఎంపీడీవో రమేష్ తో కలిసి ఎంపీడీవో శైలజను సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో రమేష్ మాట్లాడుతూ కలువాయి మండలానికి రెగ్యులర్ ఎంపీడీవో గా శైలజ రావడం ఆనందకర విషయం అని, రెగ్యులర్ ఎంపీడీవో ఉండడంవల్ల పనులు పెండింగ్ పడకుండా ముందుకు వెళ్లవచ్చని తెలిపారు.

ఊబకాయం ప్రమాదకరం

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఊబకాయం ప్రస్తుతం ప్రమాదకరంగా మారిందని ప్రధానంగా బాల్యం మరింత ప్రమాదమని ఐసిడిఎస్ సూపర్వైజర్ అమ్మనమ్మ తెలిపారు. పోషణ్ మహ మాసోత్స వాలలో భాగంగా బుధవారం మండలంలోని పంటపాలెం సెక్టార్ పరిధిలోని దొరువుల పాలెం సచివాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ మంచి ఆహారపు అలవాట్లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నతనంలోనే పిల్లలు అధిక బరువు, కొలెస్ట్రాల్ ఉంటే వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందన్నారు. సరైన శారీరక వ్యాయామం పిల్లలు చేసే విధంగా చూడాల్సిన అవసరం తల్లిదండ్రుల పైన ఉందని ఆమె సూచించారు. ప్రధానంగా చక్కెరలు క్రొవులు అధిక ఉప్పు నూనెలు తగ్గించి తగు వ్యాయామం చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర- ముత్తుకూరు: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకుని జరిగే వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం ప్రాంగణంలో మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు వేలపాలెం సంపత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రయోజనాల కోసం తీసుకునే నిర్ణయాలు దేశ భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయన్నారు. నెల్లూరు రెడ్ క్రాస్ సహకారంతో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్టు బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు, ముత్తుకూరు సాగునీటి సంఘం అధ్యక్షులు కాకుటూరు రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈపూరు శివ, యువ మోర్చా నాయకులు మేరీగ భార్గవ్, నాయకులు ఆవుల ఈశ్వర్ రెడ్డి, వేలపాలెం సుబ్రహ్మణ్యం రెడ్డి, పవన్ పాల్గొన్నారు. సందర్భంగా 86 మంది యువకులు రక్తదానం చేసినట్టు వారు తెలిపారు.

విద్యా రంగసంస్థల సమస్యల మీద రణభేరి : యూటిఎఫ్

విశాలాంధ్ర-ఆత్మకూరు :యూటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యారంగాలలో ఉపాధ్యాయులు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా రణభేరి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ సంఘాలు మాట్లాడుతూ ఉపాధ్యాయులుకు ఉన్నటువంటి విద్యా రంగ సమస్యలు మరియు ఆర్థిక సమస్యలు గురించి ప్రభుత్వాని ఎండగట్టి ,వాళ్ళ సమస్యలును పరిష్కరించడం కోసమే ఈ కార్యక్రమాన్ని 18,19 తేదీల్లో నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు వివి శేషులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ, జిల్లా కార్యదర్శిలు యం. గంగాధర్,హెచ్.మోహన్ ప్రసాద్ ,వెంకటేశ్వర్లు, బాలరాగయ్య, మురళీధర్, ఖాజావల్లి, మరియు మర్రిపాడు, అనంతసాగరం, ఆత్మకూర్, ఎస్. పేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూ సర్వేలో అవకతవకలు

(మొదటి పేజీ తరువాయి)మీనమ్మ సర్వే నెంబర్ 1182/51, 1182/ 2,1257/1 దాదాపు ఒక ఎకరా 68 సెంట్లు ఆమె కి పొలం ఉండగా సర్వేలో 1ఎకరాపోతుంటే, ప్రభుత్వ లిస్టులో 50 సెంట్లు పోతున్నట్టుగా చూపిస్తుంది. ఈ విధంగా దాదాపు1175 సర్వే నెంబర్ నుంచి 1196 సర్వే నంబర్ దాక అన్ని అవకతవకలు జరిగి నష్ట పోయిన రైతులు చెర్లో రామిరెడ్డి, చాంద్ భాషా, చెర్లో మహేశ్వరి, దేవరాల వేణుగోపాల్ రెడ్డి, షేక్ నసీమా, షేక్ బాబు, చెర్లో శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఖాదర్ బాషా, గౌరవరపు రమణారెడ్డి, చెర్లో రవీంద్రారెడ్డి, చెర్లో వెంకటేశ్వర రెడ్డి, చెర్లో ప్రసూన, చర్లో శ్రీనివాసులు రెడ్డి, తోట కిష్టయ్య, దగ్గుబాటి వెంకటేశ్వర్లు, దగ్గు మాటి పద్మా రెడ్డి, మిస్సమనేని రామచంద్రారావు, మిస్సమనేని కృష్ణారావు, పఠాన్ మజార్ రైతులందరూ జరిగిన భూ సర్వే లో అవకతవకల వలన నష్టపోయి నారు. కావున రెవిన్యూ, మరియు భూ సేకరణ అధికారులు అందరూ కలిసి జరిగిన అవకతవకలను దృష్టిలో ఉంచుకుని,మాకు మరల భూసర్వే చేసి, సేకరిస్తున్న పొలాలకు సరైన నష్టపరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

దళితవాడలో తొలగించిన విద్యుత్ మీటర్లను బిగించాలి: ఆర్డిఓకి వినతి

విశాలాంధ్ర-కావలి: బిల్లుల బకాయి పేరుతో బుడంగుంట దళితవాడలో తొలగించిన విద్యుత్ మీటర్లను తక్షణమే బిగించాలని కోరుతూ కావలి ఆర్డీవోకు బుడగంట దళిత కాలనీవాసులు ఈరోజు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బుడంగుంట దళిత కాలనీ వాసులు మాట్లాడుతూ ఎటువంటి సమాచారం లేకుండా, ఇంట్లో మగవాళ్ళు లేని సమయంలో విద్యుత్ అధికారులు పదుల సంఖ్యలో దాడి చేసి విచక్షణారహితంగా మీటర్లను తొలగించి కరెంటు వైర్లు కట్ చేసి విద్యుత్తు లైనులను కూడా కట్ చేసి దళిత వాడను అంధకారంలో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు సంవత్సరాలుగా ఉచిత విద్యుత్తు మినహాయించి వస్తున్న బిల్లులు పట్ల ప్రజలకు కనీసం తెలియజేయకుండా లక్షలకు బిల్లులు చేరిన తర్వాత ఏకాకిన దళిత వాడ పై దాడి చేసి మీటర్లను తొలగించడం అవి ఎత్తుకుపోవడం సరి కాదని అన్నారు. బిల్లులు చెల్లించకపోతే స్తంభం పైన లైన్లు కట్ చేయాలి కానీ ఇంటి మీద దాడి చేసి మీటర్లను తొలగించి కరెంట్ వైర్లు తొలగించి తీసుకెళ్లడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా అంధకారంలో ఉన్న దళిత వాడకు విద్యుత్ మీటర్లు బిగించి బిల్లులను సులభమైన వాయిదా పద్ధతిలో కట్టించుకోవాలని కోరారు. ప్రజా సంఘాల నాయకులు కరవది భాస్కర్ మాట్లాడుతూ విద్యుత్ అధికా రుల నిర్లక్ష్యాన్ని దళితులపై చూపడం దళితుల్ని అవమానించడమేనని కుల వివక్షత పాటించడమేనని అన్నారు. కేవలం దళితులనే చిన్నచూపు చూడడం వల్లే దళితుల ఇళ్లపై విద్యుత్ శాఖ అధికారులు దాడులు చేశారని అన్నారు. కావలిలో విద్యుత్ చౌర్యం పెరిగిపోతున్నటువంటి రంగాల దగ్గర ముడుపులు తీసుకున్న విద్యుత్ శాఖ అధికారులు దళితులపై లక్షల్లో బిల్లులు వేసి బకాయిల పేరుతో మీటర్లు కట్ చేయడం భావ్యం కాదని అన్నారు. విద్యుత్ మీటర్లు కరెంటు వైర్లు లే కాకుండా, స్తంభాల మధ్య ఉండే కరెంటు వైర్లు కూడా కట్ చేసి ట్రాక్టర్లో వేసుకెళ్లారనంటే దళితుల పట్ల విద్యుత్ అధికారులు ఎంత కక్ష సాధింపుతో ఉన్నారో అర్థమవుతుంది. ఏసీలు వాడే ప్రొవిజన్ లేని ప్రభుత్వ కార్యాలల్లో విద్యుత్ సౌర్యం జరుగుతుంటే పట్టని విద్యుత్ శాఖ అధికారులు దళితవాడలో లక్షల్లో బకాయిలు ఉన్నాయని వాపోవటం దారుణంగా ఉందని అన్నారు. కావలి బుడంగుంట దళితవాడిపై విద్యుత్ శాఖ అధికారులు ప్రదర్శించిన కుల వివక్షత పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులకు మానవహక్కుల కమిషన్ కు, రాష్ట్ర, జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్నామని అన్నారు. ఆర్డీవో గారికి వినతి పత్రం ఇచ్చిన వారిలో జి. అశోక్, డి. లోకేష్, జి. సాల్మన్, పి శివ, గణేష్, డి. మనోవర్ధన్, సి. రమేష్, పి. పవన్ దర్గాబాబులు ఉన్నారు

సంఘంవద్ద ఘోర రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు మృతిచెందారు. మృతులు టి.రాధ, శ్రీనివాసులు, శేషం సారమ్మ, ఎన్.లక్ష్మి, టీశ శ్రీనివా సులు, శేషం తేజగా గుర్తించారు. కారులో ఉన్న ఓ పాప కూడచనిపోయింది. ఈ ప్రమాదంపై జిల్లాలోని నాయకులు తమ ప్రగాడ సానుభూతిని వెలిబుచ్చారు.

ప్రమాదానికి కారణకులైన వారిపై చర్యలు తీసుకోవాలి :సిపిఐ

ఈ రోడ్డులో ఇటీవల పలుమార్లు ఈ రోడ్డు ప్రమాదాలు జరిగి పలువురు చనిపోవడం జరిగింది దీనిమీద పోలీసులు నిఘా అదే విధంగా అక్రమ గ్రావెల్ రవాణా టిప్పర్లు విపరీతంగా వెళుతున్న పోలీసులు అంతగా పట్టించుకోకపోవడం కూడా జరుగు తోందన్నారు. ఈ ఘటనలో టిప్పర్ కు సంబంధించిన వారిని అదేవిధంగా సంబంధిత అక్రమ రవాణాకు బాధ్యులైన వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకొని ఈ ప్రాంతంలో జరుగుతున్న ఈ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ నెల్లూరు జిల్లా సమితి కార్యదర్శి నాగేంద్ర సాయి రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని డిమాండ్ చేశార

ఘటనపై మంత్రి ఆనం తీవ్ర దిగ్భాంతి :

రోడ్డు ప్రమాద ఘటన పై హైవే అథారిటీ పర్యవేక్షణ తీరు పై మంత్రి సీరియస్ అయ్యారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తరచూ జరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా..4 లైన్ రోడ్డు ఏర్పాటు కు తక్షణమే చర్యలు తీసుకోవాలని, జాతీయ రహదారి రీజినల్ అధికారి ప్రతిపాదనలు కేంద్రానికి పంపిం చాలని మంత్రి కోరారు. క్షతగాత్రులకు తక్షణ సాయం అందిం చాలని వైద్యాధికారులను, సంబంధించిన అధికారులను మంత్రి ఆదేశించారు.

ప్రమాదంపై ఎంపీ వేమిరెడ్డి తీవ్ర దిగ్భాంతి

రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కారును ఇసుక టిప్పర్ ఢీకొని చిన్నారితో సహ ఏడుమంది మృత్యువాత పడటం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు.ప్రమాదం తీవ్ర ఆవేదన మిగిల్చిందన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంద న్నారు. క్షతగాత్రులకు తక్షణ సాయం అందించాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరం: ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

నెల్లూరు జిల్లా సంగం మండలం పెరమన వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం -మంత్రి నారాయణ

నెల్లూరు జిల్లా సంగం మండలం పెరమన వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు.నెల్లూరు -ముంబై జాతీయ రహదారిపై-పెరమన వద్ద టిప్పర్-కారు ఢీకొన్న సంఘటనలో నెల్లూరుకు చెందిన ఏడు మంది మృతి చెందడం అత్యంత బాధాకరమని విచారం వ్యక్తం చేసారు.మృతుల్లో చిన్నారులు కూడా ఉండటం మనసును కలిచివేసిందన్నారు .ప్రఘాఢ సానుభూతి తెలిపారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

(మొదటి పేజి తరువాయి) చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంతమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 15 నెలల వ్యవధిలో నియోజకవర్గంలో 15 విడతలుగా 362 కుటుంబాలకు 4 కోట్ల 4 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న సీఎం చంద్రబాబు నాయుడికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. కోవూరు గ్రామానికి చెందిన పెనుబల్లి శ్రీధర్ రెడ్డి అనే కార్యకర్త చనిపోయి మూడు సంవత్సరాలు అయినా... ఆ కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు చేశారని సీఎంని కొనియాడారు.బ్రెయిన్ స్ట్రోక్ బాధిత కుటుంబానికి 8 లక్షల సహాయంఇందుకూరుపేట మండలం గంగపట్నం వాసి మన్నెం వెంకటేశ్వర్లు నెల్లూరు అపోలో బ్రెయిన్ స్ట్రోక్ తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ రూ.8 లక్షలు సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయించారు. ఆర్థికంగా చితికి పోయిన తమ కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్న సిఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి మన్నెం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్ పర్సన్ దొడ్ల విజయలక్ష్మి, ఎఎంసి ఛైర్మెన్ బెజవాడ వంశీకృష్ణారెడ్డి, పార్టీ కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కోవూరు మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, బుచ్చి టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, ఇందుకూరు పేట మండల టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, కోడూరు కమలాకర్ రెడ్డి, జెట్టి మదన్ మోహన్ రెడ్డి జనసేన నాయకులు గుడి హరి కుమార్ రెడ్డి, చప్పిడి శ్రీనివాసులు పాల్గొన్నారు.

యూరియా వాడకం తగ్గించాలి

విశాలాంధ్ర-ఉదయగిరి: రైతులు ఎక్కువగా యూరియా వాడితే భూమిలోని సహజ గుణాలు మారుతాయని మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నేలటూరు ఉదయగిరి బిట్ -3 సచివాలయ పరిధిలో రైతులకు అవగాహన కల్పించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా యూరియా అధిక మొత్తంలో వాడితే వచ్చే అనర్థాలు గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శైలజ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ. శైలజ, పరిపాలన అధికారి టి. వి. శివ కుమార్ డిప్యూటీ ఎంపీడీవో జి.వి. రమేశ్ బాబు, మండల పరిషత్ సీనియర్ సహాయకులు ఎం. రమేష్ బాబు, జూనియర్ సహాయకులు కె. వి. శ్రీనివాస్ కుమార్ మరియు పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం

విశాలాంధ్ర-రాపూరు: కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహిళల కోసం శుక్రవారం రాపూరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్థ్ నారీ సశక్త పరివార్ అభియాన్ కార్యక్ర,మం నిర్వహించడం జరుగుతుందని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మమత తెలియజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ మమత తెలియ జెస్తూ ఈ కార్యక్రమంలో రక్త పోటు, మదుమేహం, మానసిక వైద్యసేవలు తల్లి బిడ్డ వైద్యసేవలు, కంటి పరీక్షలు, చర్మవ్యాధులకు సంబందించిన ప్రత్యేక వైద్య బృందం నెల్లూరు నుండి విచ్చేయుచున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మమత కోరారు.

శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి

రెండు కంప్యూటర్లు, కౌంటింగ్ మిషన్ వితరణ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధునీకీకరణలో భాగంగా ఆలయ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా మార్చేందుకు యూనియన్ బ్యాంక్ తమ సామాజిక బాధ్యతలో భాగంగా రెండు నూతన కంప్యూటర్లను మరియు నగదు కౌంటింగ్ చేసే అధునాతన మిషన్ ను మంగళవారం రాత్రి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డీజీఎం రవికుమార్, ఏజీఎం శ్రీనివాస్ సీనియర్ మేనేజర్లు సురేష్ రెడ్డి, హరికృష్ణ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర:-మనుబోలు : మనుబోలు సి ఆర్ ఆర్ కళ్యాణ మండపంలో విశ్వకర్మ జయంతిని మనుబోలు విశ్వబ్రాహ్మణ సంఘం ఆలూరు రాము ఆచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘం కోసం తామంతా కృషి చేస్తామన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి స్థలం కావాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి కోరారు. తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించుటకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు బోలా శ్రీనివాసులు బీసీ సంఘం నాయకులు సుబ్బయ్య మహేష్ లు విచ్చేసి ఉపకర్మ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు రాము ఆచారి జగదీష్ బాబు ఆచారి బండి కట్టు రవీంద్ర ఆచారి కృష్ణమాచారి శంకరాచారి ప్రసాద్ ఆచారి భానుచందర్ ఆచారి యుగంధర్ ఆచారి చైతన్య ఆచారి ప్రభాకరాచారి చంద్రశేఖర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

గోపాల మిత్రలను విధులలోకి తీసుకోవాలి

విశాలాంధ్ర-జలదంకి: పశు సంవర్ధక శాఖలో పనిచేసిన గోపాలమిత్రలను మరలా విధులలోకి తీసుకోవాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు గోపాలమిత్ర కార్యవర్గ సభ్యులు బుధవారం వినతిపత్రం అందజేశారు. 2000 సంవత్సరం నుంచి గోపాల మిత్రలుగా పనిచేసిన తమను వైసీపీ ప్రభుత్వం పక్కన పెట్టిందని, జీవితాలు అస్తవ్యస్తంగా మారాయని గోపాల మిత్రలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమకు పూర్వవైభవం కల్పిస్తే జీవనోపాధి పొందుతామని వారు ఎమ్మెల్యేకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉదయగిరి నియోజకవర్గం పిఓసి కొట్టే వెంకటేశ్వర్లు, నియోజకవర్గ నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య, జలదంకి మండల పార్టీ అధ్యక్షులు తోట మురళి, గోపాలమిత్ర జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసులు, గోపాలమిత్రలు తిరుమల శెట్టి శ్రీనివాసులు, సిహెచ్ ఆనందరావు, కొట్టే ప్రభాకర్, బి. సూరిబాబు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల సహకారంతో సర్వేపల్లి సమగ్ర అభివృద్ధి :సోమిరెడ్డి

విశాలాంధ్ర- ముత్తుకూరు: సర్వేపల్లి నియోజకవర్గం లోని వివిధ ప్రాజెక్టులు పరిశ్రమల సహకారంతో సర్వేపల్లి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని మోడల్ ఉన్నత పాఠశాలలో కార్గిల్ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మించిన భవిత పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెయిల్ థర్మల్ విద్యుత్తు ప్రాజెక్టు సహకారంతో ఇప్పటికే నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లోనూ కోటి 90 లక్షల రూపాయలతో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే అదా నీకు కృష్ణపట్నం పోర్టు సహకారంతో ముత్తుకూరు పంచాయతీని సమగ్రాభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మోడల్ స్కూల్గా తీర్చిదిద్దేందుకు అవసరమైన టువంటి నిధులను బీపీసీఎల్ కంపెనీని ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. అలాగే ఒక్కొక్క పామాయిల్ ఫ్యాక్టరీ మండలంలోని ఒక్కొక్క గిరిజను కాలనీ దత్తత తీసుకునే విధంగా ఏర్పాటు చేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య దర్శి బొమ్మి సురేంద్ర, పార్టీ అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు నీలం మల్లికార్జున యాదవ్, మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, కృష్ణపట్నం పిఎసిఎస్ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, కృష్ణపట్నం ఆలయాల చైర్మన్ మామి దాల శ్రీనివాసులు, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ రాష్ట్ర డైరెక్టర్ కల్పనా రెడ్డి, నాయకులు ఈదురు రామ్ ప్రదీప్ రెడ్డి, బో లిగర్ల శ్రీను, అక్కయ్య గారు ఏడుకొండలు, శంకర్, సుంకర శ్రీనివాసులు యాదవ్, పల్లి కొండ సీనయ్య, కొత్తపల్లి రమేష్ కుమార్ , అలిముత్తు,నర్సారెడ్డి, విజయకుమార్, శోభన్, జనార్ధన్, దండు శ్రీనివాసులు, రాగల శివకృష్ణ, పాపా రెడ్డి శ్రీధర్ రెడ్డి, పబ్బా రెడ్డి గోపాలకృష్ణారెడ్డి, రాంబాబు అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, వెంక ట సుబ్బయ్య , ఐ కోఆర్డి నేటర్ ప్రసాద్ రావు ఎంఈఓ లు మధు సూదన్, హేమసుందర్, ఐఈఆర్పిలు కిరణ్, హేమంత్,పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు పిల్లలు , తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు .

విరాట్ విశ్వకర్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల కేంద్రమైన మర్రిపాడు లో బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం మండల. అధ్యక్షులు కోడూరు బ్రహ్మయ్య ఆచారి ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ మహోత్సవ పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. విశ్వకర్మను మనస్ఫూర్తిగా భక్తిశ్రద్ధలతో ఘనంగా ఈ పండుగని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ రత్నాచారి, డి నరసింహాశాస్త్రి, బి చెంచయ్య, ఆర్ సురేష్, ఏ రమణయ్య, ఏ రమేష్, బి ఆనంద్, డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినవేడుక లను రాపూరు మండల బిజెపి అధ్యక్షులు దూదల పెంచలయ్య, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి తిక్కమనేని వేంకట రత్నం నాయు డు అద్వార్యాన ముఖ్య అతిథిగా వెంకటగిరి బిజెపి పార్టీ ఇంచార్జి ఎస్ ఎస్ఆర్ నాయుడుతో ఘనంగా నిర్వహించారు. దేశ భద్రత విషయంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న మార్గదర్శకాలు ప్రజలందరికి ధైర్యాన్నిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు దూదల పెంచలయ్య, తిక్కమనేని వెంకట రత్నం నాయు డు, ప్రదీప్ రెడ్డి, ఆదిరెడ్డి, డాక్టర్లు మమత, హరీష్,నాయకులు కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన మహిళ

శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది

విశాలాంధ్ర-జలదంకి: ఆరోగ్యవంతమైన మహిళ కుటుంబానికి బలమైన పునాది అని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుహాసిని తెలిపారు. బుధవారం జలదంకిలోని బీసీ సెంటర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య విషయాలపై సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద హాస్పిటల్ వైద్యాధికారి విజయ కుమారి, చిన్నారుల తల్లులు, బాలింతలు, కిషోర బాలికలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండ

ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు: నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ఒక వరంలాంటిదని, ఆపత్కాలంలో వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన 30 మంది లబ్ధిదారులకు రూ. 16.14 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ, రాష్ట్రంలో కష్టాల్లో ఉన్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక ఆపద్బాంధవుడిలా అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, లింగసముద్రం మండల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సా రెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు సహా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు:భారత ప్రధానమంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోడీ 75వ జన్మదిన సందర్భంగా కందుకూరు పట్టణంలోని గ్రామదేవత అంకమ్మ తల్లి దేవస్థానంలో మోడీ గోత్రనామాలతో వారికి సంపూర్ణ ఆయుష కలగజేయాలని దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తూ పూజారికాలు నిర్వహించి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు మోడీ అభిమానులు మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య నియోజకవర్గ సమన్వయకర్త ఘటమనేని హరిబాబు పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు జిల్లా ఎస్.టి. మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాథం వైకుంఠం ఒకస్వీసర్ జొన్నాదుల సురేష్ పట్టణ శాఖ ఉపాధ్యక్షులు మాల్యాద్రి నాయుడు బుర్ర కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శులు చుండి మురళీధర్ పాణ్యం గాంధీ కార్యదర్శి యద్దనపూడి శ్రీధర్ సోషల్ మీడియా ఇన్చార్జి తుమ్మపూడి శివ మహేశ్వర రావు సీనియర్ నాయకులు ముప్పల భూషయ్య ఆలూరు మాలకొండ రెడ్డి ఉన్నం భాస్కరరావు సంఘన మాల్యాద్రి డాక్టర్ బి వి రమణ గోనుగుంట వేణు మద్దిరాల చిన్నబ్బాయి ముతకని బ్రహ్మయ్యనాగినేని బ్రహ్మయ్య ముతకని మారుతి కామినేని చైతన్య మహిళా నాయకులు దార్ల రాజ్యలక్ష్మి సాధన తదితరులు పాల్గొన్నారు

పండ్లు బిస్కెట్స్ పంపిణీ

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా వెంకటాచలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు హస్నాపురం శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలంలోని మానసిక వికలాంగుల హాస్టల్ నందు బుధవారం ఫ్రూట్స్ అండ్ బిస్కెట్స్ అండ్ నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందని శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కుంచి శ్రీనివాసులు యాదవ్, కిసాన్ మోర్చా

నాయకులు వేణు గోపాల్ రెడ్డి ,ఆర్మూర్ల మురళి మండల ప్రధాన కార్యదర్శి గొత్తల నరేష్, మాధవ్ , శ్రీహరి , మహేష్ మురళి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కావలి ఆర్టీవోగా మురళీధర్ బాధ్యతలు

విశాలాంధ్ర-కావలి: బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తగు భద్రతా చర్యలు తీసుకోవాలని, వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

సహకార సంఘం అభివృద్ధికి సహకారాలుంటాయి: ఇంటూరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వ్యవసాయ సహకార సంఘాల పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వీటి బలోపేతానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. వలేటివారి పాలెం మండలంలో బుధవారం వ్యవసాయ సహకార సంఘం నూతనంగా ఎన్నికైన డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు టొబాకో బోర్డు వైస్ చైర్మన్ గుత్తా వాసుబాబు మరియు జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు తక్కువ వడ్డీ రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన చెప్పారు. పంట నిల్వ మరియు మార్కెటింగ్ సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరేంద్ర దేవ్, మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు పార్టీ నాయకులు వలేటి నరసింహం వలేటి శ్రీధర్ నాయుడు, వలేటి మధు,ఎంపీటీసీ వలేటి నరసింహం, కాకుమాని మాల్యాద్రి, గుత్తా కొండయ్య, పరిటాల భాస్కర్, కొంకా రమేష్, కాకుమాని హర్ష, గుత్తా తిరుపతయ్య, మన్నం మాధవరావు, వీరమాసు అంజయ్య, మీసాల మాల్యాద్రి, దాసరి తిరుపతి స్వామి, ఎస్కె ఖాజావలి, పరిటాల శివ, గుత్తా అచ్యుత్, పోతురాజు సురేష్, వలేటి వెంకటరావు మరియు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారం చేసుకోండి: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పట్టణ ప్రాంతాలలో నివసించే పేదలు ప్రధానమంత్రి ఆవాజ్ యోజన అర్బన్ 2. 0 పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని ఆమె నివాసంలో హౌసింగ్ అధికారులతో కలిసి ప్రధానమంత్రి ఆవాజ్ యోజన అర్బన్ 2.0 అంగీకార్ 2025 బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో బుచ్చిరెడ్డి పాళెం పట్టణ వాసులకు ప్రధానమంత్రి ఆవాజ్ యోజన అర్బన్ 2. 0 పథకం వర్తిస్తుందన్నారు. సొంత ఇళ్ళు లేని పేదలు అక్టోబర్ 31 వరకు దరఖాస్తులు చేసుకొని ప్రధానమంత్రి ఆవాజ్ యోజన అర్బన్ 2. 0 పథకం లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి వేణుగోపాలరావు, కోవూరు హౌసింగు డి ఇ వెంకటేశ్వర్లు రెడ్డి, బుచ్చిరెడ్డి పాళెం హౌసింగ్ ఎఇ కెసి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం బృందావనం కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు సెప్టెంబర్ 23 నుండి అక్టోబర్ 3 వరకు నిర్వహించే నవరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి బుధవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేయవలసినదిగా కమిటీ సభ్యులు శ్రీరాం మాల్యాద్రి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని ఆహ్వానించారు. తప్పక విచ్చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు..

రైల్వే అండర్ పాస్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణంలోని ముసునూరు రాఘవేంద్ర కాలనీలో జరుగుతున్న రైల్వే అండర్ పాస్ పనులను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అధికారులు,నాయకులతో కలిసి పర్యవేక్షించారు.అండర్ పాస్ రెండు వైపులా తిరిగి పనులను పరిశీలించారు.త్వరగా పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ అండర్ పాస్ పూర్తి అయితే కావలి పట్టణ ప్రజలకు మార్గం సుగమం కానుంది.ప్రజలకు ముసునూరు రైల్వే గేటు వద్ద పడిగాపులు తప్పనున్నాయి.

సవిటి కాలవలు కట్టి అభివృద్ధి అంటారా

కాకానిపై సోమిరెడ్డి విమర్శ

-తిక్కవరపు బ్రదర్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సోమిరెడ్డికు ఘన స్వాగతం -పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

విశాలాంధ్ర:-మనుబోలు: గత వైసీపీ ప్రభుత్వంలో సవిటి కాలువలు కట్టి అభివృద్ధి అని చెప్పుకున్నారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ విమర్శించారు.బుధవారం మనుబోలు మండలం పిడూరు గ్రామంలో టిడిపి నాయకులు తిక్కవరపు శ్రీధర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. కోటి 20 లక్షలతో పిడూరు నుంచి ఎల్ ఎన్ పురం వరకు కు తారు రోడ్డును మంజూరు చేయించారు. ఆ రోడ్డుకు శంకు స్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ పేదలకు పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గిరిజనులను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.ఇళ్ల స్థలాలు లేని వారికి ఇల్లు మంజూరు చేయించి నిర్మిస్తామన్నారు.15 రోజుల్లోగా మనుబోలు ప్రభుత్వ వైద్యశాలను ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం గాలికి వదిలేసి ఇప్పుడు నీతులు మాట్లాడు తున్నారు సైడు కాలువలుకట్టి కోట్ల మింగి వేదాలు మాట్లాడుతున్నారు. ఈ సందర్భంగా తమకు సంక్షేమ పథకాలు అందటం లేదంటూ గిరిజనులు ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. ముందుగా గ్రామానికి చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి కు తిక్కవర బ్రదర్స్ మేళ తాళాలతో స్వాగతించి శాలవ, గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అధికారులు తాహసిల్దార్ రమాదేవి, ఇన్చార్జి ఎంపిడిఓ నజీమ్ నిషా,డిఈ చంద్రశేఖర్,ఏఈలు: అనిల్ కుమార్, నాయక్, విజయ భాస్కర్, శరత్ కుమార్, ఏ పిఎం రాజమ్మ, నాయకులు: పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, మస్తాన్ నాయుడు, మధు నాయుడు, పచ్చిపాల రామిరెడ్డి, హనుమంత నాయుడు, పట్టాభిరామిరెడ్డి,సాని వెంకటరమణయ్య, సూరిశెట్టి నాగేశ్వరరావు, రాయపాటి కిరణ్ కుమార్,లాయర్ కిష్టయ్య, మానుగుంట సుధాకర్ రెడ్డి, సురేష్ రెడ్డి, కోదండరామిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బోలాశీను,వెందోటి భాస్కర్ రెడ్డి, పద్మానాబరెడ్డి,రమేష్ రెడ్డి,సుధీర్ రెడ్డి,అమీర్ భాషా, దార పోలయ్య, నక్క కిష్టయ్య, రవి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

మోడీ నాయకత్వంలో

శక్తివంతమైన దేశంగా భారత్ ఎదుగుతోంది

ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి మండల కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మది నోత్సవ వేడుకలకు ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జలదంకి మండల బిజెపి అధ్యక్షులు ముడి కిషోర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ "మోడీ ఒక దూరదృష్టి గల మహానాయకుడని ఆయన నాయకత్వంలో భారత్ ప్రపంచంలో సత్తా చాటుతూ, శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందన్నారు. ఆర్థిక, సాంకేతిక, రక్షణ, వ్యవసాయం, సంక్షేమం ప్రతి రంగంలో ఆయన చేసిన కృషి అప్రతిహతం" అని అన్నారు.మోడీ ప్రగతిశీల దృక్పథంతో దేశవ్యాప్తంగా అనేక చారిత్రాత్మక పథకాలు అమలవుతున్నాయని ఆయన వివరించారు. మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వద్దే శ్రీనాథ్ రెడ్డి,మారెల్ల బ్రహ్మరెడ్డి, వంటేరు రాకేష్ రెడ్డి, చల్లా హనుమ రెడ్డి,టీడీపి మండల అధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి, యువత అధ్యక్షులు మునగాల తిరుమల రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, కూరపాటి మాలకొండా రెడ్డి, జనసేన నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు,నిమ్మలపల్లి రామచైతన్య, తోట మురళి,జానీ, తిరుమల శెట్టి శ్రీనివాసులు,బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ మిషన్ ర్యాలీని ప్రారంభించిన కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : స్వచ్ఛా భారత్ మిషన్ ర్యాలీలో భాగంగా ఈ నెల 17 వ తేదీ నుంచి అక్టోబర్ నెల 2 వ తేదీ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛత హీ సేవ 2025 కు సంభందించి వివిధ అవగా హనా కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. అందులో భాగంగా బుధవారం ఉదయం స్థానిక వి.ఆర్.సి మైదానం నుంచి గాంధీ బొమ్మ వరకు ర్యాలీని చేపట్టారు..ర్యాలీని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ జెండాను ఊపి ప్రారంభించి అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజలందరూ బాధ్యత పెంచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, మున్సిపల్ పాఠశాలల ఎన్.సి.సి క్యాడెట్లు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్మోహన్ రావు, సిటీ ప్లానర్ హిమబిందు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, టి.పి.ఆర్. ఓ వాసు బాబు, విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థలో విశ్రాంతి ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ నెల్లూరు జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. బుధవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవి విరమణ చేసిన తమకు చెల్లించాల్సిన బకాయిల కోసం అనేకసార్లు ప్రజాప్రతినిధులు, అధికారులతో విన్నవించిన తమ డిమాండ్ల పరిష్కారం కావడం లేదని విమర్శించారు. 35 సంవత్సరాల పాటు సేవ చేసి పదవి విరమణ చేసిన తమ కు చివరి రోజుల్లో తాము దాచుకున్న నిధిని ప్రభుత్వం ఇవ్వకపోవడంతో మా కుటుంబాలు వీధిన పడుతున్నా యన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పదవి విరమణ చేసిన కొంతమంది ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తీసుకో కుండానే చనిపోయారని పేర్కొన్నారు. ఒకే సంస్థలో పనిచేస్తున్న కొంతమందికి బెనిఫిట్స్ ఇచ్చి మిగిలిన వారికి నిరాకరించడం ఏ న్యాయ సూత్రాలు ప్రకారం చేశారో అర్థం కావడం లేదన్నారు. 2014 సంవత్సరం నుంచి మెడికల్ బిల్స్ అందడం లేదని, అదేవిధంగా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు 2021 నుంచి లేదన్నారు. జనవరి 2022 సంవత్సరం నుంచి ఆగస్టు 2022 వరకు పిఆర్సి శాలరీ అరియర్స్ ఇంకా చెల్లించలేదని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వం మంజూరు చేసిన డి ఎ అరియర్స్ 2018 నుండి 2021 వరకు చెల్లించలేదన్నారు. రిటైర్ అయిన వారికి హెచ్ పి ఎల్, ఇంక్రిమెంట్ అరియర్స్ చెల్లించలేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎల్ కిరణ్మయ్, జానకి రామయ్య, గురు ప్రసన్న, మస్తాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

లాడ్జి నిర్వాహకులతో సిఐ సమావేశం

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరి పట్టణంలోని లాడ్జి నిర్వాహకులకు బుధవారం సిఐ షేక్ అన్సర్ భాష పట్టణ ఎస్సై శివ నాగరాజు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లాడ్జి నిర్వాహకులకు కొన్ని ముఖ్య సూచనలు పోలీసు వారు తెలియజేశారు ప్రతి లాడ్జిలో రిజిస్టర్లు తప్పక నిర్వహించాలి. లాడ్జిలలో బస చేయుటకు వచ్చిన వారి వద్ద నుండి గుర్తింపు కార్డును చూసిన తరువాతే వారికి రూమును కేటాయించాలన్నారు. లాడ్జిలో తప్పని సరిగా సిసికెమెరాలను నిర్వహించాలన్నారు.